batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

15 నవంబర్ 2026
ఆదివారం

తాజా వార్తల సద్దిమూట

బ్రతికున్న భార్యను.. సర్టిఫికెట్లలో చంపేశాడు

భార్య పేరు మీదున్న స్థలాన్ని కాజేసేందుకు
నకిలీ డెత్ సర్టిఫికెట్
డాక్యుమెంట్ రైటర్ నిర్వాకం
అరెస్టు చేసిన పోలీసులు

2 లో





అధికార పార్టీ . . .

మిత్రపక్షాల మధ్య ఖయ్యం

ఉమ్మడి జిల్లాలో బల్దియాల్లో పొసగని పొత్తులు

నిత్యకృత్యమైన అధికార మిత్రపక్షాల మధ్య గొడవలు

బల్దియాలలో అధికార పంపిణీ వరకే పొత్తులు

ప్రతిపక్షాల మాదిరిగా ఫైట్ చేస్తున్న మిత్రపక్షాలు

నిజామాబాద్ నగరంలోని 14వ డివిజన్ లో మేయర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జిని మజ్లీస్ పార్టీ కార్పొరేటర్ తో పాటు నాయకులు తోసివేయడం వివాదాస్పదమైంది. తాము కార్పొరేటర్ గా ఉన్న డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జి పెత్తనమేమిటని ఎంఐఎం నాయకులు గొడవకు దిగడం సంచలనం రేపింది. ఇటీవల కాలంలో ఎంఐఎం పార్టీ కాంగ్రెస్ తో గొడవ పడడం నెల రోజులో రెండవసారి. నగర శివారులోని అర్సపల్లి వద్ద రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి బోధన్ పర్యటన వెళ్తుండగా స్థానిక ఎంఐఎం కార్పొరేటర్ తమ డివిజన్ కు నిధులు ఇవ్వాలని చేసిన విన్నప కార్యక్రమం గొడవకు దారి తీసింది.

– నిజామాబాద్ , బతుకమ్మ

2 లో



ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తమ పార్టీ అధినేతను దూషించాడని మజ్లీస్ నాయకులు తిరుగు ప్రయాణంలో ఆయన కాన్వాయ్ ను అడ్డుకోవడం కలకలం రేపింది. అయితే తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని సుదర్శన్ రెడ్డి తెలుపడంతో వివాదం సద్దుమనిగింది. కామారెడ్డి జిల్లాలో మిత్రపక్షమైన బీఆర్ఎస్ కు, కాంగ్రెస్ కు పొసగడం లేదు. కామారెడ్డి బల్దియాలో మున్సిపల్ చైర్ పర్సన్ భర్త పెత్తనంపై గులాబీ పార్టీ కౌన్సిలర్లు గుర్రుగా ఉన్నారు. ఏకంగా ఆయన షాడో చైర్మన్ గా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ బల్దియా ఎదుట ఆందోళన చేయడం కలకలం రేపింది. అప్పటికే వైస్ చైర్ పర్సన్ హోదాలో ఉన్న కారు గుర్తు కౌన్సిలర్ తో పాటు ఇతరులు కలిసి నిరసన తెలుపడం చర్చకు దారితీసింది. కామారెడ్డిలో ఎక్కువ మంది కౌన్సిలర్లతో బీజేపీ బలంగా ఉన్నప్పటికీ అధికారానికి ఆమడ దూరంలో నిలిచిపోవడంతో అనివార్య పరిస్థితుల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పొత్తు పొడిచింది. కానీ పదవుల పంపకంలో చైర్ పర్సన్ స్థానం కాంగ్రెస్ కు , వైస్ చైర్ పర్సన్ స్థానం బీఆర్ఎస్ కు దక్కాయి. అక్కడ పేరుకే పొత్తు పొడిచిన నిత్యం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. బల్దియాలో పెత్తనం కోసం, తమ ఉనికి కోసం బీఆర్ఎస్ ఆందోళన చేస్తుందని అధికార కాంగ్రెస్ లీడర్లు గుర్రుగా ఉన్నారు. తాము అధికార పార్టీకి మద్దతు ఇస్తేనే పదవులు దక్కించుకున్నప్పటికీ తమకు పనుల పరంగా, నిధుల కేటాయింపులు, అధికార గుర్తింపు విషయంలో సహకరించడం లేదని బీఆర్ఎస్ మండిపడుతుంది. ఈ నేపథ్యంలో అక్కడ గొడవలు అనేవి రోజువారిగా మారిపోయాయి. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షాలతో పొసగడం లేదు. అసెంబ్లి, పార్లమెంట్ ఎన్నికల్లో లేని పొత్తులు మున్సిపల్ ఎన్నికలకు వచ్చేసరికి పొడిచిన విషయం తెలిసిందే. ఎలాగైనా బల్దియాపై జండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాలో మజ్లీస్ తో పాటు బీఆర్ఎస్ తో దోస్తానా చేసిన విషయం తెల్సిందే.

కార్మికుల కష్టాలు నాకు తెలుసు. . .

అండగా ఉంటా..!

గీగ్ వర్కర్ల సభలో
ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

2 లో





కార్మికుల కష్టాలు, సమస్యలు తనకు తెలుసని, వారికి అండగా నిలుస్తామని గతంలో తాను, రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్ల సంక్షేమం, వారికి కల్పిస్తున్న సామాజిక భద్రతా సదుపాయాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో నిర్వహించిన గిగ్ వర్కర్ల సభలో ప్రసంగించారు. గిగ్ వర్కర్లకు ఉచిత వైఫై సౌకర్యంతో రెస్ట్ హౌస్‌లు, ఆరోగ్య ప్రమాద బీమా, పింఛన్ వంటి సదుపాయాలతో పాటు ప్రతి డెలివరీ, రవాణా లావాదేవీపై ఒక శాతం మొత్తాన్ని సంక్షేమ బోర్డుకు జమ చేసి వారి ఖాతాలకు అందించే విధానం అమలు చేస్తున్నట్లు రాహుల్ గాంధీ వివరించారు.

– హైదరాబాద్, బతుకమ్మ

కూనీపూర్‌లో భూముల లీసర్వేను పరిశీలించిన కలెక్టర్

- పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశం
- ఉత్తమ పనితీరు కనబర్చిన సర్వేయర్లకు నగదు పారితోషికాలు

2 లో



జిల్లాలో భూముల లీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. వర్ని మండలం కూనీపూర్ గ్రామంలో కొనసాగుతున్న లీ సర్వే ప్రక్రియను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే బృందాలు చేపడుతున్న కొలతల విధానం, సరిహద్దుల నిర్ధారణ,రికార్డుల పరిశీలన తదితర అంశాలను క్షుణ్ణంగా గమనించి,అధికారులకు సూచనలు చేశారు. ఈ ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

– వర్ని, బతుకమ్మ

రాజన్న ఆలయ అభివృద్ధి పనులు

వేగవంతం చేయాలి

- ప్రణాళిక ప్రకారం ఒక్కో పనికి గడువు విధించి ముందుకు వెళ్లాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



2 లో

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులపై భీమేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ లో శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఆర్ అండ్ బి సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆర్కిటెక్ట్, ధార్మిక సలహాదారుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

– రాజన్న సిరిసిల్ల, బతుకమ్మ

బ్రతికున్న భార్యను.. సర్టిఫికెట్లలో చంపేశాడు

ఆర్మూర్, బతుకమ్మ : తన భార్య పేరు మీద ఉన్న భూమిని అమ్ముకునేందుకు డాక్యుమెంట్ రైటర్ ఏకంగా నకిలీ డెత్ సర్టిఫికెట్ తయారు చేశాడు. దాని ద్వారా తన భార్య పేరు మీద ఉన్న భూమిని అక్రమంగా తల్లి పేరు మీదకు బదులాయించి దానిని ఇతరులకు అమ్మేశాడు. ఈ విషయాన్ని గుర్తించిన భార్య ఫిర్యాదు చేయడంతో భర్తను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఆర్మూర్ ఎస్ హెచ్ వో చంద్రశేఖర్ రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ ప్రాంతానికి చెందిన దేశాయిపేట్ రవికి కామారెడ్డి జిల్లా బీర్మూర్ కు చెందిన అంజలితో 2017లో వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు ఉన్నాడు. భార్యభర్తల మధ్య గొడవలు జరుగడంతో ఆమె తన కుమారుడితో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. అయితే తన భార్య పేరు మీద ఉన్న భూమిని అమ్ముకునేందుకు డాక్యుమెంట్ రైటర్ గా పని చేసిన అనుభవం ఉన్న రవి తన భార్య పేరుతో నకిలీ డెత్ సర్టిఫికెట్ తయారు చేశాడు. అంతటితో ఆగకుండా ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో భార్య చనిపోయినట్లు మరణ వాంగ్మూలం ద్వారా అప్పటి ఎమ్మార్వో నుంచి డెత్ సర్టిఫికెట్ తో పాటు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొందారు. ఇద్దరిని సాక్ష్యులుగా చూపెడుతూ 2025లో కొటార్మూర్ ప్రాంతంలో తన భార్య అంజలి పేరు మీద 267 గజాల స్థలాన్ని తన తల్లి లక్ష్మీబాయి పేరు మీద గిఫ్ట్ డీడీ చేశారు. ఆ తర్వాత సంబంధిత భూమిని రూ.15 లక్షలకు సేల్ డీడీ ద్వారా ఇతరులకు అందజేశారు. సంబంధిత భూమి అమ్మకం చేయ డమే కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ పొందే దురుద్దేశ్యంతో ఫ్యామిలీ మెం బర్ సర్టిఫికెట్ వాడినట్లు పోలీసుల విచారణలో తేలింది. దేశాయిపేట్ రవిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్ హెచ్ వో తెలిపారు.

కూనీపూర్‌లో భూముల రీసర్వేను పరిశీలించిన కలెక్టర్



వర్ని, బతుకమ్మ : జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. వర్ని మండలం కూనీపూర్ గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే బృందాలు చేపడుతున్న కొలతల విధానం, సరిహద్దుల నిర్ధారణ,రికార్డుల పరిశీలన తదితర అంశాలను క్షుణ్ణంగా గమనించి,అధికారులకు సూచనలు చేశారు. ఈ ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ చేసే సమయంలోనే సమాంతరంగా ప్రభుత్వ భూముల సర్వేను సైతం చేపట్టి హద్దులను నిర్ణయించి పక్కాగా గుర్తులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫారెస్టు భూముల సర్వే ప్రక్రియను అటవీ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించాలని అన్నారు. తప్పిదాలకు తావులేకుండా వేగవంతంగా రీ సర్వే జరిపిన సర్వేయర్లను ఎంపిక చేసి నగదు పారితోషికాలు అందజేస్తామని ప్రకటించారు. ఈ నెలాఖరు లోపు నిర్దేశిత లక్ష్యాలను అధిగమించిన వారికి మొదటి బహుమతి కింద రూ. 10వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 5వేలు,తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 3వేలు,నాలుగు,ఐదవ స్థానంలో ఎంపికైన వారికి రూ. 2వేలు,వేయి రూపాయల నగదు పారితోషికం అందజేస్తామని అన్నారు. గడువు సమీపిస్తున్న దృష్ట్యా సెలవు దినాలలో సైతం రీ సర్వే ప్రక్రియను కొనసాగించాలని, తాసు కూడా క్షేత్రస్థాయి పరిశీలనలు జరుపుతానని కలెక్టర్ స్పష్టం చేశారు.భూ యజమానులు,రైతులు కూడా భూ రీసర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాల ని,ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రీసర్వే పనుల్లో ఖచ్చితత్వం,పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తద్వారా భూ వివాదాలు సమసిపోయి, రైతులకు వారి భూములపై ఖచ్చితమైన హక్కుల నిర్ధారణ అవుతుందన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాజాగౌడ్,బోధన్ ఆర్డీఓ విజయ కుమారి,వర్ని తహసీల్దార్ ప్రశాంత్,స్థానిక సర్పంచ్ లక్ష్మణ్,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

కార్మికుల కష్టాలు నాకు తెలుసు. . . అండగా ఉంటా..!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్లకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో కలిసి ఆవిష్కరించారు. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల నమోదుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రారంభించారు. దేశ తొలి ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హైదరాబాద్ హైటెక్ సిటీ సమీపంలోని జయభేరి గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన సభా వేదిక నుంచి గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సంక్షేమానికి సంబంధించిన చట్టాన్ని అంకితం చేశారు. తెలంగాణ ప్లాట్‌ఫామ్ బేస్డ్ గిగ్ వర్కర్స్ నిబంధనల పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమం ప్రారంభంలో దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అంతకుముందు శిల్పారామం నుంచి జయభేరీ గ్రౌండ్స్ వరకు చేపట్టిన భారీ బైక్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పాల్గొన్నారు. ప్లాట్‌ఫామ్ కార్యకర్తల బైకులపై రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, పలువురు మంత్రులు, గిగ్ వర్కర్లతో కలిసి బైక్ ర్యాలీగా జయభేరీ గ్రౌండ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నెహ్రూ జన్మదినం రోజున గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ చట్టాన్ని ప్రజలకు అంకితం చేశామని చెప్పారు. ఈ చట్టం నేటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. ఈ చట్టం వల్ల ప్రతి గిగ్ వర్కర్‌కు రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం లభిస్తుందని, ఆరోగ్య భద్రత కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం



ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా వర్కర్లకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డు లభిస్తుందని చెప్పారు. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ కోసం చట్టం రూపొందించడానికి ఐఐటీ లాంటి సంస్థలతో పాటు సామాజిక కార్యకర్త నిఖిల్ డే ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఎంతో సహకారం అందించారని చెప్పారు. గిగ్ వర్కర్ల నాయకులు, నిపుణులతో అనేక సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ చట్టం రూపొందించామని తెలిపారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకటస్వామి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు,గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్లు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ,అభివృద్ధి పనులను దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్,ఆర్ అండ్ బీ సీఈ, ఆర్కిటెక్ట్, ధార్మిక సలహాదారు,స్థపతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ విప్?వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల్లో ప్రతి దానికి గడువు విధించి పూర్తి చేస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. పనులకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, స్థపతులు జయేంద్రన్,గణేష్, స్ట్రక్చర్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ జయంత్ తదితరులు ఉన్నారు.

అధికార పార్టీ...మిత్రపక్షాల మధ్య ఖయ్యం

ఉమ్మడి జిల్లాలో బల్దియాల్లో పొసగని పొత్తులు

నిత్యకృత్యమైన అధికార మిత్రపక్షాల మధ్య గొడవలు... బల్దియాలలో అధికార పంపిణీ వరకే పొత్తులు

ప్రతిపక్షాల మాదిరిగా ఫైట్ చేస్తున్న మిత్రపక్షాలు

నిజామాబాద్, బోధన్ లో మజ్లిస్ పొత్తుతో మేయర్, మున్సిపల్ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకున్న విషయం తెల్సిందే. కామారెడ్డిలో బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ స్థానాన్ని గెలుచుకున్న విషయం విదితమే. 2026 ఫిబ్రవరిలో పొడిచిన పొత్తులకు దాదాపు 9 నెలలకే పొసగడం లేదు. దానితో ప్రతిపక్షాల కంటే మిత్రపక్షాలతోనే అధికార కాంగ్రెస్ పార్టీకి తలనొప్పులు షురూ అయ్యాయి. పేరుకు కాంగ్రెస్ అధికార పక్షంగా చెలామణి అవుతున్నప్పటికీ మిత్రపక్షాలు చెప్పినట్లే వినాల్సిన పరిస్థితి నెలకొంది. పొత్తు ధర్మాన్ని కాపాడాలా? లేక సీటు కాపాడుకోవాలో తెలియక పదవులపై ఉన్న వారికి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో పొత్తు ధర్మం పాటించాలో లేక తెగతెంపులు చేసుకుంటే పదవులకు ఎసరు వస్తుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. ఇప్పటికైతే బల్దియా, పంచాయితీ ఎలక్షన్ లు ముగిసినప్పటికీ మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల వరకైనా కలిసి ఉంటాయా? లేదా? అనే చర్చ జరుగుతుంది. స్థానికంగా పదవుల కోసం పొడిచిన పొత్తు అధికార పార్టీ నాయకులకు తలవంపులకు కారణమైంది. ఆయా పొత్తులు మిత్రపక్షాలు పట్టించుకోక అధికార నేతలపైనే గొడవకు దిగుతుండడం చర్చనీయాంశంగా మారుతుంది.

5.6 అడుగుల అమ్మాయిలే కావాలి

శరీరంపై మచ్చలు ఉండకూడదు

పూజల పేరిట యువతులపై అగాయిత్యాలు

వెబ్ డెస్క్, బతుకమ్మ :లక్ష్మీపూజ చేస్తే లక్షలాది రూపాయలు వచ్చి పడతాయని నమ్మించారు. పూజలో పాల్గొంటే ఆర్థిక కష్టాలన్నీ తీరిపోతాయని ఆశ చూపించారు. పూజల పేరుతో యువతులకు వల వేసి, చివరకు వారిని లైంగిక దోపిడీకి గురిచేస్తున్న ఓ అంతరాష్ట్ర ముఠా గుట్టును కర్ణాటక పోలీసులు రట్టు చేశారు. దాదాపు రెండు నెలలపాటు రహస్యంగా నిఘా పెట్టి ఈ అక్రమ వ్యవహారాన్ని బయటపెట్టారు. ఈ కేసులో 11 మందిని అరెస్టు చేసి, నలుగురు మహిళలను రక్షించారు. పోలీసుల విచారణ ప్రకారం.. ఈ ముఠా ప్రధానంగా పెళ్లికాని యువతులను లక్ష్యంగా చేసుకుంది. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మహిళలను గుర్తించి, వారి బలహీనతలను ఆసరాగా చేసుకుంది. ఓ స్వామీజీతో ప్రత్యేక లక్ష్మీపూజ చేయిస్తామని, ఆ పూజలో పాల్గొంటే భారీ మొత్తంలో డబ్బు వస్తుందని ఆశ చూపించింది. ఈ ముఠా యువతులను ఎంపిక చేసుకునేందుకు ప్రత్యేక ప్రమాణాలు కూడా పెట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు. సుమారు 5 అడుగుల 6 అంగుళాల ఎత్తు ఉండాలి, శరీరంపై ఎలాంటి మచ్చలు లేదా గాయాల గుర్తులు ఉండకూడదని నిబంధనలు పెట్టినట్లు వెల్లడించారు. యువతుల సాధారణ ఫొటోలతో పాటు కుడిచేతి, కుడికాలి ఫొటోలను కూడా సేకరించేవారని తెలిపారు.

ముగ్గురికి మూడు వాటాలు

యువతుల ఫొటోలు, వ్యక్తిగత వివరాలు సేకరించిన తర్వాత తమకు అనుకూలంగా ఉన్నవారిని ఎంపిక చేసుకునేవారు. లక్ష్మీపూజ ద్వారా భారీగా డబ్బు వస్తుందని, ఆ మొత్తాన్ని మూడు భాగాలుగా పంచుతామని నమ్మించేవారు. ఒక వాటా పూజలో పాల్గొన్న యువతికి, మరో వాటా పూజ నిర్వహించే స్వామీజీకి, మూడో వాటా యువతిని తీసుకొచ్చిన ఏజెంట్‌కు చెందుతుందని చెప్పేవారు. అయితే ఈ పూజలన్నీ మహిళలను వలలో వేసుకునేందుకు వేసిన ఎత్తుగడలేనని పోలీసులు అనుమానిస్తున్నారు. పూజ పేరుతో యువతులను నగ్నంగా ఫొటోలు, వీడియోలు తీయించేవారని దర్యాప్తులో వెల్లడైంది. మత విశ్వాసాలు, ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని మహిళలను లైంగికంగా దోపిడీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కార్మికుల ధర్నా

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిజిహెచ్ హాస్పిటల్ ముందు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఆస్పత్రి సూపరెండెంట్, ప్రిన్సిపల్,డిఎంఈ, వైద్యశాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రికి అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించారు. ఫలితం లేకపో



వడంతో ఈ నెల 12 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్మికుల వేతన ఒప్పందం ముగిసి సంవ త్సరం పూర్తవుతున్న నూతన టెండర్లు వేసి కార్మికుల సంఖ్యను, కార్మికుల వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని వీటితోపాటు నిజామాబాద్ జిజిహెచ్ ను వెయ్యి పడకలకు పెంచాలని, కార్మికులకు జాతీయ పండుగ ఆర్థిక సెలవులు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈనెల 28 వరకు సమస్యలు పరిష్కరించినట్ల యితే సమ్మె నిర్వహించక తప్పదని ప్రభుత్వానికి తెలుపుతున్నామన్నారు. ఈ ధర్నాలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్, నాయకులు భాగ్యలక్ష్మి, స్వరూప, భారతి, పవిత్ర, కవిత, సాయి, శివ పాల్గొన్నారు.

ఆడపిల్లలకు నేర్పాల్సింది సెల్ఫ్ డిఫెన్స్ కాదు సెల్ఫ్ అఫెన్స్

నవీపేట్ ఎస్సై శ్రీకాంత్



నవీపేట, బతుకమ్మ : నేటి కాలంలో ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ తో పాటు సెల్ఫ్ అఫెన్స్ కూడా నేర్పించాలని, పిల్లలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలని నవీపేట్ ఎస్సై శ్రీకాంత్ అన్నారు. నవీపేట మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో శనివారం నాడు జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన షోటోకాన్ సైల్ కరాటే గ్రేడింగ్ పరీక్ష ఘనంగా నిర్వహించారు. ఈ పరీక్షలో లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన 115 మంది విద్యార్థులు, రెంజల్ విశ్వజ్యోతి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులు, జడ్పీహెచ్ ఎస్ రెంజల్ పాఠశాలకు చెందిన ముగురు విద్యార్థులు కలిపి మొత్తం 158 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జూనియర్ రెడ్, ఎల్లో, ఆరెంజ్ బెల్టులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై శ్రీకాంత్ విద్యార్థులను అభినందిస్తూ కరాటే సాధన ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్స్ట్రక్టర్ రాపోలు సుదర్శన్ పరీక్షలను నిర్వహించి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎం. బిందు కార్యక్రమానికి ఆహ్వానకర్తగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఈ లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరెస్పాండెంట్ హన్మాండ్లు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

జంపాలా చంద్రశేఖర ప్రసాద్ త్యాగం భారత విప్లవోద్యమంలో చెరగని ముద్ర





ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి.పాపారావు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : పిడిఎస్ యూ జంపాలా చంద్రశేఖర ప్రసాద్ మెమోరియల్ గ్రంథాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో కోటగల్లి లో జంపాలా చంద్రశేఖర ప్రసాద్ స్మారకోపన్యాస సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి.పాపారావు మాట్లాడుతూ జంపాల చంద్రశేఖర ప్రసాద్ మరణించి 50 సంవత్సరాలు దాటాయి. యాభై ఏండ్ల కాలంలో అనేక ఉద్యమాలు నడిచాయి.ఎంతోమంది ఈ పోరాటంలో రక్త తర్పణం చేశారని, ప్రస్తుతం విప్లవానికి అనుకూల పరిస్థితులు ఉన్నా విప్లవ శక్తులు డోలాయమానంలో ఉన్నామన్నారు. ప్రభుత్వాలు రాయితీల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడులు పెట్టమని వారిని ప్రోత్సహించమని చెప్తున్నారని, అందుకే గత 40 సంవత్సరాల కాలంలో ధనవంతులు ఇంకా ధనవంతులుగా అవుతున్నారని, పేదవాడు ఇంకా పేదోడుగానే అవుతున్నాడన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి కొన్ని దేశాలు ఈజీ మని కల్చర్ ను తీసుకొచ్చారని, ఏఐనీ నడిపిస్తుంది పెట్టుబడిదారీ వ్యవస్థేనని, లక్షలాది మంది ఉద్యోగాలను తొలగిస్తున్నారని, నేడు దేశం సంక్షోభంలో పడ్డామని 50 ఏళ్ల క్రితం నాటి పరిస్థితి నేడు ఉందని, దోపిడి వ్యవస్థ మార్పు కోసం పోరాడాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జంపాలా చంద్రశేఖర ప్రసాద్ గ్రంథాలయ ట్రస్టీ ఆకుల పాపయ్య, ట్రస్ట్ సభ్యులు బైస రాందాస్, వనమాల కృష్ణ, పరుచూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో అల్లర్లు సృష్టించేందుకు కుట్ర

దోషులపై కఠిన చర్యలు తీసుకోండి

జిల్లా అదనపు కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు బిజెపి కార్పొరేటర్ల ఫిర్యాదు

కరీంనగర్, బతుకమ్మ : కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేకుండానే ఈద్గా వద్ద రిటైనింగ్ వాల్ కట్టి, మొక్కలు నాటి మత విద్వేషాలు రగిలించాలని కుట్ర చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ కార్పొరేటర్లు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడే, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ 1వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట గల ఈద్గా వద్ద కొందరు వ్యక్తులు మూడు రోజుల క్రితం (2026 నవంబర్ 11న) రిటైనింగ్ వాల్ కట్టేందుకు కంకర, ఇసుకను తీసుకొచ్చి జేసీబీతో పనులు ప్రారంభించారని ఫిర్యాదు చేశారు. అక్కడే మొక్కలు నాటాలని యత్నించారని పేర్కొన్నారు. ఈ పనులకు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేదని, కనీసం అనుమతి కూడా కోరలేదని గుర్తు చేశారు. హిందూ, ముస్లిం వర్గాల మధ్య మత విద్వేషాలు రగిలించి గొడవలు సృష్టించేందుకు కుట్ర చేసినట్లు కన్పిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. ఇందులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేత హస్తం ఉన్నట్లు భావిస్తున్నట్లు తెలిపారు. తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేసి కరీంనగర్ లో గొడవలు సృష్టించి విద్వేషాలు రగిలించి బీజేపీని బదనాం చేయడమే లక్ష్యంగా సదరు వ్యక్తులు ఈ కుట్రకు తెరదీసినట్లు ఆరోపించారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని ఏ ఉద్దేశంతో ఈ కుట్రకు తెరదీశారో సమగ్ర విచారణ జరపాలని కోరారు. మత విద్వేషాలు రగిలించి కరీంనగర్ లో అల్లర్లు సృష్టించాలని కుట్ర చేసిన వ్యక్తులపై తక్షణమే నాన్ బెయిలెబుల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. ప్రశాంతమైన కరీంనగర్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జ్, కార్పొరేషన్ విప్ బోయినపల్లి ప్రవీణ్ రావు, కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జ శ్రీను, ఉప్పరపల్లి శ్రీనివాస్ తదితరులు అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు.



బాలల దినోత్సవం సందర్భంగా అలరించిన రంగనాథ్ ఇంద్రజాల ప్రదర్శన

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ పట్టణంలో రఘు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యూట్ కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ఆవరణలో "బాలల దినోత్సవం" సందర్భంగా నిర్వహించిన జాదూ యుగంధర్ రంగనాథ్ ఇంద్రజాల ప్రదర్శన ఆద్యంతం అలరించింది. ఇంద్రజాల ప్రదర్శన ప్రారంభమైనది మొదలు చివరి వరకు పిల్లల చప్పట్లు కేరింతలతోటి స్కూల్ ప్రాంగణమంతా మార్మోగింది. ప్రదర్శనలో రంగనాథ్ పిల్లలు అలవర్చుకోవాల్సిన మంచి అలవాట్ల గురించి మ్యాజిక్ తో వివరించారు. బాగా చదువుకుంటే డబ్బు సంపాదించడం సులభమే అని రూపాయల వాన కురిపించారు. ఒక కాళీ ఫోటో ఫ్రేమ్ ని చూపించి అందులో క్షణాల్లో జవహర్లాల్ నెహ్రూ ఫోటో తెప్పించి ఆశ్చర్యపరిచారు. చిన్నపిల్లల గుర్తులేని వారు ఏది ఇచ్చినా తినవద్దు, తాగవద్దు అని కూల్ డ్రింక్స్ తో మ్యాజిక్ చేశారు. నాలుగు రంగు సిల్క్ చూపించి రెండు పెద్ద రంగులపూలుగా మార్చేశారు. పిల్లలు బాల్యం నుంచే క్రమశిక్షణతో ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఇలా ఎన్నో అంశాలతో పిల్లల్ని ఆశ్చర్యపరిచిన రంగనాథ్ ను రఘు నేతృత్వంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పిల్లలు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మానవత్వం చాటిన

రెంజల్ సర్పంచుల ఫోరం

చికిత్సకు తోటి సర్పంచ్‌కు రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం



రెంజల్, బతుకమ్మ : హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న కిసాన్ తండా గ్రామ సర్పంచ్ విజయ్ ని రెంజల్ మండల సర్పంచుల ఫోరం సభ్యులు పరామర్శించారు. వైద్య ఖర్చులు అధికంగా అవుతున్న నేపథ్యంలో రెంజల్ మండల సర్పంచుల ఫోరం తరఫున విజయ్ కుటుంబానికి రూ.1,50,000?ఆర్థిక సహాయంగా అందజేశారు. వారి కుటుంబానికి భవిష్యత్తులో కూడా ఎలాంటి సహాయం అవసరమైనా తమ వంతు సహకారం అందిస్తామని సర్పంచులు హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా సర్పంచుల ఫోరం సభ్యులతో రేపు మాట్లాడి, వారి తరఫున కూడా మరింత ఆర్థిక సహాయం అందించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా విజయ్ త్వరగా కోలుకోని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని అందరం కలిసి భగవంతుడిని ప్రార్థించారు. కష్టకాలంలో తోటి సర్పంచ్ కుటుంబానికి అండగా నిలవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. సర్పంచ్ విజయ్ త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇందూర్; బతుకమ్మ : వినాయక్ నగర్ పరిధిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్, 11 కేవీ వినాయక నగర్ 2 ఫీడర్స్, ఆర్యనగర్ 2 ఫీడర్స్, టవర్స్ పనుల చేయడానికి అవసరమైన నిర్వహణ పనులు చేపట్టనున్నందున ఆదివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏడిఈ వినోద్ తెలిపారు. వినాయక్ నగర్ పరిధిలోని విశాల్ మార్ట్ ఏరియా, ఓల్డ్ పోలీస్ స్టేషన్ ఏరియా, జాకీ షోరూం నిజామాబాద్ చికెన్ సెంటర్ ఏరియా, రామరాజు కాటన్, 11 కేవీ వినాయక నగర్ 2 అగర్వాల్ హాస్పిటల్, పులాంగ్ హనుమాన్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. కావున పై ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు గమనించి ముందస్తు ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

బాలల దినోత్సవాన్ని నిర్వహించిన ఎన్‌డీసీసీ బ్యాంక్

విద్యార్థులకు బహుమతుల పంపిణీ..
విద్యాభివృద్ధికి బ్యాంకు చేయూత



ఆర్మూర్, బతుకమ్మ : 104 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర, విశిష్ట వారసత్వం కలిగిన ఎన్‌డీసీసీ బ్యాంక్ లిమిటెడ్ ఆర్మూర్ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్‌డీసీసీ బ్యాంక్ ఆర్మూర్ శాఖ తరఫున బహుమతులను అందజేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారిని ప్రోత్సహించేందుకు ఈ బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ గోలి మనూష మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల,ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకో వాలని సూచించారు. చదువుతో పాటు నైతిక విలువలు, సేవా భావం, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, నిరంతర కృషితో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. 104 సంవత్సరాలుగా ప్రజలకు వివిధ బ్యాంకింగ్ సేవలు అందిస్తున్న ఎన్‌డీసీసీ బ్యాంక్, ఆర్థిక సేవలకే పరిమితం కాకుండా సమాజ అభివృద్ధి, విద్యార్థుల ప్రోత్సాహం, భవిష్యత్ తరాల ఉన్నతికి కూడా తన వంతు సహకారం అందించేందుకు కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యాయులు శోభారాణి, భూమేశ్వర్, మున్నావర్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

లారీ డ్రైవర్‌పై కేసు నమోదు



ఎల్లారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల్ మాచాపూర్ గ్రామానికి చెందిన పరమేశ్వర్ లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం సమయంలో మల్లయ్యపల్లి గేట్ సమీపంలో తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు భార్య అనుసవ్వ తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సత్రాన్ని స్టీల్ ప్లేట్ల అందజేత



భీమ్‌గల్ , బతుకమ్మ లింబాద్రి గుట్ట వద్ద నిర్వహిస్తున్న నిత్య అన్నదాన సత్రం కొరకు వంద స్టీల్ ప్లేట్లను దాతలు శనివారం అందజేశారు. దుబాయ్ లో ఉన్న గణపురం రవి 20 ప్లేట్లు , దుర్గి నరేందర్ గౌడ్, విశ్వంబర్ గౌడ్, నాగరాజు, మధు కుమార్ ఒక్కొక్కరు పది ప్లేట్ల చొప్పున ఇవ్వగా ఎస్పీ ప్రవీణ్ కుమార్, పల్లికొండ అనిల్ కుమార్, రవి సేటీ, నాగరాజు లు ఒక్కొక్కరు పది ప్లేట్లను అందజేసేందుకు ముందుకు వచ్చారు. అందరు కలిసి అన్న సత్రం కొరకు వంద స్టీల్ ప్లేట్స్ అందించిచారు. పర్యావరణ సంరక్షణలో భాగంగా స్టీల్ ప్లేట్స్ ను ప్రతి శనివారం అన్న సత్రం లో ఉయోగించేందుకు అందజేయడం జరిగిందని దాతలు తెలిపారు . స్టీల్ ప్లేట్స్ అందజేసిన వీరికి అన్న సత్రం తరపున నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

స్నేహ సొసైటీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ దేశ నాయకులు, స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలో అందంగా ముస్తాబై బాలల దినోత్సవం పురస్కరించుకుని దేశం మీద ప్రేమ, దేశ ఐక్యతను మరింత పెంపొందించే విధంగా సాంస్కృతిక ప్రదర్శన ద్వారా చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి అభినందించారు. నగరంలోని మారుతీ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి హాజరయ్యారు. ప్రతి ఒక్కరికి ముందుగా బాలల దినోత్సవం వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. బాల్యం అనేది పిల్లలకు చాలా ముఖ్యం పిల్లలు చిన్నతనంలో ఎలాంటి ఆలోచనలు లేకుండా సంతోషంగా బాల్యాన్ని ఆస్వాదించే వయసు అని తెలిపారు. దివ్యాంగుల విద్యార్థుల ఉన్నతి కోసం ఇన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి స్నేహ సొసైటీ సిబ్బందిని వారు అభినందించారు. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా స్వతంత్ర సమరయోధుల వేషధారణలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు, సాంస్కృత ప్రదర్శనలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కే. రమేశ్, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి,మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ కోశాధికారి తాటి సుధాకర్, వినయ్, టాటా ఏఐఏ ప్రతినిధులు నరేష్ రావు, శ్రావణి, మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది, అంధ ప్రత్యేక పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, దివ్యాంగ బాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు స్టేతస్కోప్‌ల పంపిణీ


వైద్య సీట్లను సాధించిన విద్యార్థులకు ఎస్ఆర్ యజమాన్యం సన్మానం



నిజామాబాద్, బతుకమ్మ : 2025-26 విద్యా సంవత్సరంలో నీట్ లో వైద్య విద్య సీట్లను సాధించిన విద్యార్థులకు ఎస్ఆర్ యజమాన్యం స్టేతస్కోప్ లను పంపిణీ చేసింది. నిజామాబాద్ ఎస్ఆర్ గంగాస్తాన్ క్యాంపస్ లో శనివారం ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లను సాధించిన 14 మంది విద్యార్థులకు స్టేతస్కోప్ లను డీజీఎం గోవర్ధన్ రెడ్డి, జోనల్ ఇంచార్జి శ్రీకాంత్, డీన్ రాంబాబు, ప్రిన్సిపాల్ హనుమంత్ రావు, దేవేందర్ రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారిని పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లను సాధించిన విద్యార్థులనుద్దేశించి డీజీఎం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఎస్ఆర్ కళాశాల నుంచి 705 మార్కులతో వీరయ్యగారి సాహా జాతీయ స్థాయిలో 9వ ర్యాంకు, సౌత్ ఇండియాలో మొదటి ర్యాంకు సాధించారు. నిజామాబాద్ నుంచి ప్రతి ఇద్దరు ఎల్ టి విద్యార్థుల నుంచి ఒక విద్యార్థికి సీటు వచ్చిందని, ఇందుకు సీనియర్ లెక్చరర్ల, విద్యార్థులపై సెలబస్ తో పాటు వారంతపు టెస్టులు, విద్యార్థుల సందేహాలు తీర్చడమే కారణమన్నారు. నిజామాబాద్ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వైద్య విద్యలో సీట్లు సాధించడానికి ఎస్ఆర్ గమ్యస్థానమని అన్నారు. జోనల్ ఇంచార్జి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎలాంటి బేసిక్ లేని, ప్రభుత్వ స్కూల్ నుంచి వచ్చిన విద్యార్థులు స్టేతం ఎస్ఆర్ లో చదివి మెడికల్ సీట్లు సాధించడం గర్వకారణమన్నారు. డీన్ రాంబాబు మాట్లాడుతూ హైదరాబాద్ లోని కార్పొరేట్ కాలేజీలకు దీటుగా నిజామాబాద్ ఎస్ఆర్ కాలేజి విద్యార్థులు నీట్ లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం విశేషమన్నారు. ఇంతటి విజయాన్ని సాధించి ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లను పొందిన విద్యార్థులను ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదరెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డిలు అభినందించారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూకి ఘన నివాళులు

ఈ నెల 19 నుండి ఇందిరమ్మ ఆరోగ్యభీమ ప్రారంభం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : భారతదేశ మొదటి ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మేయర్ ఉమారాణి లతో కలిసి నెహ్రూ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణలు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ ఉన్నతమైన కుటుంబంలో పుట్టిన వ్యక్తి అని, దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ తో కలిసి పాల్గొని బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని, ఆ పోరాటంలో 9 సంవత్సరాలు జైలు వెళ్లి జైలు జీవితం గడిపారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో 20 గ్రామాలకు కరెంటు ఉండేదని, రవాణా వ్యవస్థ గాని?మౌలిక సదుపాయాలు గాని?ఆర్థిక వ్యవస్థ గానీ చిన్నబిన్నంగా ఉండేవని వీటిని నెహ్రూ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. దేశంలో అన్ని గ్రామాలకు కరెంటు, రోడ్లు ఉన్నాయంటే అది నెహ్రూ తీసుకువచ్చిన సంస్కరణల వల్లనే అని, వ్యవసాయ రంగంలో విదేశాల నుండి విత్తనాలు తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశారని, విద్యారంగంలో ఐఐటీవంటి వ్యవస్థను తీసుకువచ్చారని, నెహ్రూకి పిల్లలంటే ఎంతో మక్కువ కాబట్టి ఆయన జయంతి రోజును బాలల దినోత్సవంగా పురస్కరించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అందరూ కలిసి రాష్ట్రంలో ఇందిరమ్మ ఆరోగ్యభీమ పథకం ప్రారంభించడం జరుగుతుందని దీని ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా పథకం అమలవుతుందని అన్నారు. ఇప్పటివరకు ఇలాంటి పథకం దేశంలో ఎక్కడ లేదు అని??ఈ పథకం ద్వారా రాష్ట్రంలో దాదాపు ఒక కోటి 18 లక్షల కుటుంబాలకు బీమా పథకం వర్తిస్తుందని జిల్లాలో 4 లక్షల 51 వేల 188 కుటుంబాలకు బీమా వర్తిస్తుందని తెలిపారు. గతంలో రైతు కుటుంబాలకు మాత్రమే బీమా పథకం ఉండేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆరోగ్య బీమా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీత పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ శేఖర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, ఎఐసిసి కో ఆర్డినేటర్ గన్ రాజ్, జిల్లా కోశాధికారి భక్తవత్సలం, ఉపాధ్యక్షులు కౌడపు శరత్ కుమార్, రత్నాకర్ గౌడ్, తారా చాంద్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

సుభాష్‌నగర్‌లో వ్యభిచార గృహంపై చీతా టీం రైడ్

నలుగురు పట్టివేత

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నగరంలోని 3వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్ ప్రాంతంలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు శనివారం చీతా టీం పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో సుజాత, అరుణతో పాటు ఒక విటుడు, మరో మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయగా, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని, ఇలాంటి కార్యకలాపాల గురించి ప్రజలకు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలుపాలని కోరారు.

వచ్చే ఏడాది కమ్మర్‌పల్లి వేదికగా

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

క్రీడాకారుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన నేత కేసీఆర్..

2% రిజర్వేషన్‌తో క్రీడాకారులకు ఉజ్వల ఉద్యోగ అవకాశాలు

కమ్మర్‌పల్లి స్టేడియం అభివృద్ధికి సంపూర్ణ సహకారం.

కేసీఆర్ నిర్మించిన స్టేడియం వల్లే కమ్మర్‌పల్లిలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు సాధ్యమయ్యాయి.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.







కమ్మర్‌పల్లి, బతుకమ్మ :కమ్మర్‌పల్లి వేదికగా వచ్చే ఏడాది జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే , మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రకటించారు. కమ్మర్‌పల్లి స్టేడియంలో ఏర్పాటు చేసిన 12వ రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 21 జిల్లాల నుండి విచ్చేసిన క్రీడాకారులకు, ఆతిథ్యమిస్తున్న స్థానిక క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, కమ్మర్‌పల్లిలో ఇంతటి ప్రతిష్ఠాత్మక రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ జరగడం బాల్కొండ నియోజకవర్గానికే గర్వకారణమని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) సహకారంతో కమ్మర్‌పల్లిలో నిర్మించిన భారీ స్టేడియం వల్లే నేడు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల నిర్వహణ సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. స్టేడియంలో ఇంకా కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని స్థానిక సర్పంచ్ తన దృష్టికి తెచ్చారని ప్రస్తావిస్తూ, స్టేడియానికి ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణం, నాణ్యమైన రహదారి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తగిన సమయం, అవకాశం వచ్చిన వెంటనే ఈ పనులన్నింటినీ తప్పకుండా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో పంజాబ్‌లో జరగబోయే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టును ఈ టోర్నమెంట్ నుండే ఎంపిక చేయనున్నారని ఆల్ ఇండియా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శోభన్ వెల్లడించిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. కమ్మర్‌పల్లి స్టేడియంలో జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ మీట్ నిర్వహించాలన్న జాయింట్ సెక్రటరీ ప్రతిపాదనకు ఆయన సానుకూలంగా స్పందించారు. వచ్చే ఏడాది అన్ని హంగులతో, ఎక్కడా ఏ లోటు రాకుండా పంజాబ్ తరహాలో కమ్మర్‌పల్లి వేదికగా జాతీయ స్థాయి పోటీలను ఘనంగా నిర్వహిద్దామని ప్రకటించారు. ఇందుకు స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్ అశోక్, నాయకులు, గ్రామస్తులందరి తరఫున పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో క్రీడాకారుల భవిష్యత్తు కోసం విద్య, ఉద్యోగాలలో 2 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి ప్రత్యేక జీఓ జారీ చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దీనివల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత విద్యా కోర్సుల్లో సీట్లు లభించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతి 100 ఉద్యోగాలకు 2 చొప్పున (10,000 ఉద్యోగాల్లో 200 ఉద్యోగాలు) ప్రత్యేకంగా కేటాయించబడతాయని వివరించారు. దీనికి అదనంగా రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, ఆర్మీ, పోలీసు, బ్యాంకులు, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ స్పోర్ట్స్ కోటా ద్వారా ఉజ్వల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని క్రీడాకారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.జిల్లాలో ఎక్కడికి వెళ్లినా కబడ్డీ, వాలీబాల్, సాఫ్ట్‌బాల్ వంటి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లు బాల్కొండ నియోజకవర్గంలోనే ఎక్కువగా జరుగుతున్నాయని పలువురు ప్రశంసిస్తుంటారని, నియోజకవర్గంలో క్రీడలు ఇంతలా అభివృద్ధి చెందడానికి మల్లేష్ గౌడ్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఆర్మూర్, బాల్కొండ ప్రాంతాల్లోని వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీలు), క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి క్రీడలనే తమ ఊపిరిగా భావిస్తూ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారని అభినందించారు. వారం రోజుల క్రితం వేల్పూర్‌లో గంగామోహన్, భూషణ్‌లు స్థానికంగా తయారైన ముగ్గురు జాతీయ స్థాయి, నలుగురైదుగురు రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తనకు పరిచయం చేసినప్పుడు ఎంతో ఆనందం కలిగిందని తెలిపారు. అలాగే, నిజామాబాద్ జిల్లాకు చెందిన భవిష్య (భరిష్య) అనే క్రీడాకారిణి జాతీయ స్థాయిలో 'బెస్ట్ ప్లేయర్' అవార్డు సాధించడం గర్వకారణమన్నారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో ఆడిన ముగ్గురు స్థానిక క్రీడాకారులు భవిష్యత్తులో భారత జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. స్థానిక క్రీడాకారులకు క్రీడా కిట్ సమకూర్చాలని గంగామోహన్, భూషణ్ కోరారని, ఈ విషయంపై ఇప్పటికే దయానంద రెడ్డితో మాట్లాడానని, త్వరలోనే ఆ కిట్ అందేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం (మెంటల్ ఫిట్‌నెస్) అలవడుతుందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. క్రీడలు జీవితంలో ఎదురయ్యే గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే మనోధైర్యాన్ని ఇస్తాయని తెలిపారు. పంజాబ్ నేషనల్ మీట్‌కు ఎంపికైతే మరింత కఠోర సాధన చేసి రాష్ట్ర, దేశ కీర్తిని ఇనుమడింపజేయాలని, ఒకవేళ ఎంపిక కాకపోయినా నిరాశ చెందకుండా, వేలాది మందిలో రాష్ట్ర స్థాయికి చేరుకోవడమే ఒక గొప్ప విజయమని భావించి మళ్లీ పట్టుదలతో ప్రయత్నించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి సర్పంచ్ హారిక అశోక్, ఉప సర్పంచ్ అశోక్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ శోభన్, తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నవీన్, టోర్నమెంట్ సమన్వయకర్త (జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి) మర్రంటి గంగామోహన్, కమ్మర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్, మోర్తాడ్ సర్పంచ్ ఆనంద్, కమ్మర్‌పల్లి వీడీసీ అధ్యక్షులు సుభాష్ గౌడ్, పీఈటీలు భూషణ్, మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిరాజు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజ్‌లో

ఎంఎస్ఎఫ్ హాస్టల్ సమావేశం

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజ్ లో ఎంఎస్ఎఫ్ నాయకులు చరణ్ చెర్రి అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు సరికేల పోశెట్టిమాదిగ,పెదగిరి మహేష్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ విద్యార్థులు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ లోనే పని చేయాలని, ఏ ఇతర సంఘాల్లో పనిచేసిన అది బానిసత్వానికి దారితీస్తుందని అన్నారు. ఎంఎస్ఎఫ్ లో పనిచేస్తే జాతి అభివృద్ధి లో మాదిగ విద్యార్థులు భాగస్వామ్యం అవుతారని పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సామాన్య మాదిగ ప్రజలు 32 సంవత్సరాలు పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ భాగంగా 9% రిజర్వేషన్లు మాదిగలకు సాధించడం జరిగిందన్నారు. ఈ రిజర్వేషన్లను అందుకొని మాదిగ విద్యలు ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని కోరారు. ఈ నెల 17న మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎంఎస్ పీ పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని, కావున మాదిగ విద్యార్థి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జీ లు పాల్గొంటారని, కావున విద్యార్థులు సమావేశం తప్పకుండా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు గంగా ప్రసాద్ మాదిగ , ప్రకాశ్, నితిన్, రాము, ఓంకార్, ప్రదీప్ బద్రి మనీష్ అభిషేక్ వారిశిత్ బోజన్న,తదితరులు పాల్గొన్నారు.



వరద కాలువకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

నీరు వృథా కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

కమ్మర్ పల్లి, బతుకమ్మ :కమ్మర్ పల్లి మండల కేంద్ర శివారులోని వరద కాలువ 24వ కిలోమీటర్ వద్ద లైనింగ్ దెబ్బతిని రంధ్రం ఏర్పడటంతో నీరు వృథాగా పోతుందని అట్టి లికేజీ మరమ్మత్తు పనులను అధికారులు వెంటనే చేపట్టాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం మండల కేంద్రానికి క్రీడ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యేను స్థానిక రైతులు కలిసి ఈ లికేజీ విషయాన్నీ వివరించగా స్పందించిన ఎమ్మెల్యే వరద కాలువ డీఈ గణేష్ కు ఫోన్ చేసి సమస్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాలువ లైనింగ్ కొంతమేర లోపలికి జరిగి దెబ్బతిన్నట్లు, తాను ఏఈతో కలిసి గత వారమే క్షేత్రస్థాయిలో అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించినట్లు డీఈ వివరించినట్లు తెలిపారు.మరమ్మతుల కోసం జీవో 45 కింద ఎస్టిమేట్ రూపొందించి పంపిస్తామని అధికారి తెలపగా, ప్రత్యేక నిధుల (స్పెషల్ ఫండ్స్) కింద ఈ పనులను తొందరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.
ప్రస్తుతం కాలువలో నీరు లేకపోయినప్పటికీ, రానున్న రోజుల్లో నీటి ప్రవాహం ప్రారంభమైనప్పుడు లీకేజీని అరికట్టకపోతే విలువైన సాగునీరు వృథాగా పోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు.కాలువ బండ్ వెడల్పు బాగానే ఉందని, రంద్రం పడిన చోట మరమ్మతులు వెంటనే పూర్తి చేస్తామని డీఈ తెలపగా, తాను ఫోన్ చేసి సమస్యను వివరించిన విషయాన్ని ఎస్ఈ , ఈఈల దృష్టికి కూడా తీసుకెళ్లి, వారి సమన్వయంతో వీలైనంత త్వరగా మరమ్మతు పనులు పూర్తి చేయించాలని డీఈ గణేష్ ను ఎమ్మెల్యే ఆదేశించారు.రైతులకు సాగునీటి విషయంలో ఏలాంటి ఇబ్బందులు



కలగకుండా, నీటి వృథాను అరికట్టేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఎస్పీ ఇంటికి కూతవేటు దూరంలో దొంగల పోలీస్ స్టేషన్

వెబ్ డెస్క్, బతుకమ్మ : బీహార్‌లోని దొంగలు ఎంత తెలివిమీరిపోయారంటే, దోచుకోవడానికి ఏదైనా ఇల్లు వెతకడానికి బదులుగా, ఏకంగా ఒక పోలీస్ స్టేషన్‌నే ఏర్పాటు చేశారు. బంకాలోని ఒక హోటల్‌లో 8 నెలలుగా నకిలీ పోలీస్ స్టేషన్ నడుస్తోంది. కానీ ఆ విషయం కనీసం ఎవరికీ తెలియలేదు. కేవలం నకిలీ పోలీసు అధికారులు మాత్రమే కాదుడీఎస్పీ , ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్‌తో సహా ఒక పూర్తి బృందాన్నే వారు ఏర్పాటు చేసుకున్నారు.వారి దగ్గర పూర్తి యూనిఫాం, కుర్చీలు, ఒక ఆఫీసు ఫిర్యాదులు రాసుకోవడానికి ఒక పూర్తి వ్యవస్థ ఉన్నాయి. అన్నీ నిజమైన వాటిలాగే కనిపించాయి. కానీ ఈ దొంగల అసలు పని చట్టాన్ని కాపాడటం కాదు ప్రజలను దోచుకోవడం. ఫిర్యాదు నమోదు చేయడానికి ప్రజల దగ్గర డబ్బులు తీసుకునేవారు, ఆ తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ చూపి ఇతరులను మోసం చేసేవారు. చివరికి, అసలు పోలీసులకు అనుమానం రావడంతో వీరందరి బండారం బయటపడింది. ఇందులో అత్యంత షాకింగ్ విషయం ఏమిటంటే, ఆ నకిలీ పోలీస్ స్టేషన్ అసలు పోలీస్ స్టేషన్‌కు ఎస్పీ ఇంటికి కేవలం 500 మీటర్ల దూరంలోనే ఉంది.



నాగవళి రైలులో గంజాయి చాక్లెట్లు తరలిస్తున్నవ్యక్తి అరెస్టు



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నాగవళి ఎక్స్ ప్రెస్ రైలులో గంజాయి చాక్లెట్లు తరలిస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. అసిస్టెంట్ కమిషనర్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ నిజామాబాద్ ఆదేశాల మేరకు శనివారం సంబాల్ పూర్ నుంచి నాందేడ్ వెళ్లే నాగవళి ఎక్స్ ప్రెస్ రైలులో తనిఖీలు చేపట్టగా ఫకీరబదాయి అనే వ్యక్తి వద్ద 440 గంజాయి చాక్లెట్లు లభించడంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఫకీరబదాయి ఒడిషా రాష్ట్రంలోని సంబాల్ పూర్ నుంచి కమ్మర్ ప ల్లి మండలంలోని హసకొత్తూర్ గ్రామానికి గంజాయి చాక్లెట్లు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారన్నారు. అతనిపై కేసు నమోదు చేసి నిజామాబాద్ 1వ టౌన్ ఎస్ హెచ్ వోకు అప్పగించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ ఫోర్స్ మెంట్ ఏసీ గజేంధర్, నజీర్ హుస్సేన్, ఎం.డి.అహ్మద్, రవి, కానిస్టేబుళ్లు ప్రకాష్ సింగ్, లక్ష్మీనర్సయ్య, సంధ్యారాణి, నాందేవ్, సుధాకర్ లున్నారు.

లింబాద్రిగుట్టపై శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శుభ్రత చర్యలు



భీమ్ గల్, బతుకమ్మ : లింబాద్రిగుట్ట జాతర సందర్భంగా ఆర్మూర్ సబ్ కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ పాలకవర్గం ఆదేశాల మేరకు లింబాద్రిగుట్టపై శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ డి. గజానంద్ తెలిపారు. ఈ సందర్భంగా గుట్టపై డివైడర్ల వెంబడి పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు రహదారులన్నింటినీ శుభ్రం చేయడం జరిగిందన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను తొలగించడం, రోడ్లపై స్వీపింగ్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు.

ఇస్సపల్లి గ్రామసభలో ఈ-శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు



ఆర్మూర్, బతుకమ్మ : ఇస్సపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అసంఘటిత కార్మికులకు ఈ-శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీశైలం మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పని చేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈ-శ్రమ్ కార్డు నమోదు చేసుకోవాలని, దీని ద్వారా రూ. 2 లక్షల ప్రమాద భీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా పొందే అవకాశం కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత జీవన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ ముత్తన్న, కారోబర్, వార్డు సభ్యులతో పాటు మహిళలు, పెద్దలు, యువకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటిని అక్రమంగా సాగుకు మళ్ళించిన వ్యక్తులపై కేసు నమోదు

ఎస్సై చిరంజీవి

భీమ్ గల్, బతుకమ్మ మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు రంధ్రం చేసి తాగునీటిని పంట పొలాల సాగుకు మళ్లించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. మండలంలోని ఖారేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు అక్రమంగా రంధ్రం చేసి, ఆ నీటిని తమ పంట పొలాలకు మళ్లించుకున్నారు.ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను దెబ్బతీయడమే కాకుండా, ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించి, ప్రజలకు అందాల్సిన తాగునీటిని వ్యవసాయ అవసరాలకు వినియోగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ విషయంపై మిషన్ భగీరథ శాఖకు చెందిన సంబంధిత ఇంజనీర్ భీమ్ గల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు ఆధారంగా సదరు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ప్రజలకు అందాల్సిన తాగునీటిని అక్రమంగా వినియోగించడం, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

స్వీట్లపై పైపూతగా ఉపయోగించే వెండి రేకులను తినకూడదా.. అసలు నిజం ఏమిటి..?

భారతీయ పండుగల వేడుకల్లో కాజు కట్లీ, లడ్డూలు, బర్ఫీలు, పేడాలు వంటి స్వీట్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. వీటిపై మెరిసేలా కనిపించే పలుచని వెండి పొరను చాందీ వర్క్ లేదా వెండి రేకు అంటారు. ఇది స్వీట్లకు ఆకర్షణీయమైన రూపాన్ని అందించడంతోపాటు పండుగల సందడిని మరింత పెంచుతుంది. అయితే ఈ వెండి రేకుల తయారీలో గతంలో జంతు సంబంధిత పదార్థాలను ఉపయోగించేవారనే విషయం చాలామంది శాకాహారుల్లో సందేహాలు రేకెత్తించింది. స్వచ్ఛమైన వెండితో తయారయ్యే ఈ రేకులు వాసన, రుచి లేకుండా ఉంటాయి. ఇవి చాలా పలుచగా ఉండడంతో సులభంగా నలిగిపోయే అవకాశం ఉంటుంది. అందుకే వాటిని జాగ్రత్తగా భద్రపరుస్తారు.

ఎలా తయారు చేస్తారు..?
వెండి రేకుల తయారీలో మొదట స్వచ్ఛమైన వెండిని చిన్న ముక్కలుగా చేసి, ప్రత్యేక పద్ధతిలో పలుమార్లు దంచి పలుచని రేకులుగా తయారు చేస్తారు. ఒక్కో రేకు మందం ఒక మైక్రోమీటర్ కంటే తక్కువగా ఉంటుంది. సాధారణంగా 0.2 నుంచి 0.8 మైక్రోమీటర్ల మందంతో వీటిని తయారు చేస్తారు. అయితే సంప్రదాయ పద్ధతుల్లో వెండిని దంచేందుకు కాగితానికి బదులుగా ఎద్దుల పేగులు, ఆవు చర్మం వంటి జంతు సంబంధిత పదార్థాలను ఉపయోగించేవారు. వెండి రేకులు అతుక్కోకుండా వేరు చేయడానికి ఈ పదార్థాలు ఉపయోగపడేవి. దీంతో జంతు సంబంధిత పదార్థాల వినియోగం వల్ల వెండి పూత ఉన్న స్వీట్లను శాకాహారులు తినవచ్చా లేదా అనే సందేహం మొదలైంది. ముఖ్యంగా పండుగల సమయంలో పూర్తిగా శాకాహార వంటకాలనే అందించే కుటుంబాలు ఇలాంటి స్వీట్లకు దూరంగా ఉండేవి.

కేంద్రం ఏం చెబుతోంది..?
ఈ సమస్యపై వినియోగదారుల్లో అవగాహన పెరగడంతో భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ 2016 ఆగస్టులో కీలక నిబంధనలను తీసుకొచ్చింది. వెండి రేకుల తయారీలో ఏ దశలోనూ జంతు సంబంధిత పదార్థాలు లేదా వాటి ఉప ఉత్పత్తులను ఉపయోగించకూడదని స్పష్టం చేసింది. అలాగే వెండి రేకుల మందం, స్వచ్ఛత, బరువుకు సంబంధించి ప్రమాణాలను నిర్దేశించింది. గతంలో వెండి రేకుల పేరుతో అల్యూమినియం వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించే సందర్భాలు ఉండడంతో ఈ నిబంధనలు ఆహార భద్రత పరంగా కూడా కీలకంగా మారాయి. ప్రస్తుతం చాలా తయారీ సంస్థలు యంత్రాల సహాయంతో, కాగితం లేదా ఇతర సురక్షితమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగిస్తూ వెండి రేకులను తయారు చేస్తున్నాయి. కొన్ని సంస్థలు తమ ఉత్పత్తులకు శాకాహార ధ్రువీకరణ కూడా పొందుతున్నాయి.

తడి హిప్పర్గ గ్రామంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



మద్నూర్ , బతుకమ్మ : కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని తడి హిప్పర్గ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేసి, బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్, ఉప సర్పంచ్ అంజలి ప్రహ్లాద్ సూర్యవంశీ, గ్రామ కార్యదర్శి జ్యోతి జాదవ్, ఎంపీఓ సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ సంఘం అధ్యక్షురాలు షేక్ హసీనా, వీఓఏఓంరావు, గ్రామ సంఘం ?ఆఫీస్ బేరర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. మల్లారి, అంగన్వాడీ టీచర్ డి. జయశ్రీ, ఆశా వర్కర్లు హెచ్. సునీత,జి. సునీత, డి. సారిక, వార్డు సభ్యులు కే. మధుకర్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



ఇందూర్, బతుకమ్మ : మేరు ఎంప్లాయీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం అందించారు. శనివారం నగరంలోని ఆదర్శనగర్ లో మేవా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిరుపేద విద్యార్థులు మంతెన శరణ్య, సోమ వైష్ణవి, ఓదెల గాయత్రి, సింగువార్ రితిక లకు ఉన్నత విద్య కోసం ఒక్కొక్కరికి రూ.5 వేల ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా మేవా అధ్యక్షులు కొత్తకొండ సుజాత, జిల్లా మేరు సంఘం అధ్యక్షులు సోమ హనుమంత రావులు మాట్లాడుతూ మేరు విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు సంఘ పెద్దలు విద్యార్థులకు ఎల్లప్పుడు ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పోల్కం గంగా కిషన్, నగర అధ్యక్షులు దేవానంద్, కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యక్షులు పాండు, మేవా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

డొంగ్లి మండలం ఏర్పాటై మూడేళ్లయినా మౌలిక సదుపాయలు కరువు

టీఆర్పీ జుక్కల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఖండే రావు వాగ్మారే



మద్నూర్, బతుకమ్మ : డొంగ్లి మండలం ఏర్పాటై మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ మండలానికి అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం బాధాకరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జుక్కల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఖండే రావు వాగ్మారే అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం సొసైటీ భవనంలో??రెవెన్యూ కార్యాలయాలు రైతు వేదికలో భవనాలు కొనసాగిస్తున్నరు. మండల విద్యాశాఖ (ఎంఈవో) కార్యాలయం లేదు??పోలీస్ స్టేషన్ లేదు అని తెలిపారు. మండలానికి సంబంధించి ఏ ప్రభుత్వ కార్యాలయాలకు సరైన భవనాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే మండలం... పాలనకు మాత్రం శాశ్వత భవనాలు కరువయ్యాయని విమర్శించారు. మండలం ఏర్పాటు చేయడం అంటే కేవలం బోర్డులు కాదు??పూర్తిస్థాయి పరిపాలన కావాలని డిమాండ్ చేశారు. డొంగ్లి మండల ప్రజల హక్కుల కోసం??అభివృద్ధి కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ఖండేరావు వాగ్మారే తెలిపారు.